## ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

రాజేంద్రనగర్, హైద్రాబాద్ – 500 030

# మార్గదర్శక సూత్రాలు
# 2013-2014

**వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానంలలో రెండు సంవత్సరాల డిప్లొమా మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగు పాలిటెక్నిక్‌లలో మూడు సంవత్సరాల డిప్లొమా కొరకు ప్రవేశము**

# ఉపోద్ఘాతం

ఆంధ్రప్రదేశ్‌లోనున్న వ్యవసాయ కళాశాలలన్నియు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధమై వ్యవసాయ, తదనుబంధ విషయాలలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువకులు వారు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతోను, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదువలేరనే ఉద్దేశంతో వారికి వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానముతో శిక్షణ నివ్వడానికిగాను పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి సిబ్బంది అవసరం ఎంతైన ఉన్నది. ఈ అవసరాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని 1989-90 విద్యా సంవత్సరము నుండి మహబూబ్‌నగర్‌జిల్లా, పాలెం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో మొట్టమొదటి వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రారంభించబడినది. 1996-97 విద్యా సంవత్సరము నుండి, కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో రెండవ వ్యవసాయ డిప్లొమాను ప్రారంభించడమైనది. 1999-2000 విద్యా సంవత్సరంలో విశాఖపట్నం జిల్లా అనకాపల్లి నందు, పశ్చిమ గోదావరి జిల్లా మారుటేరు నందు వ్యవసాయ డిప్లొమా ప్రారంభించబడినవి. 2005-06 విద్యా సంవత్సరంలో నెల్లూరు జిల్లా పొదలకూరులోని వ్యవసాయ పరిశోధనా స్థానములో, అనంతపురం జిల్లా రెడ్డిపల్లి వ్యవసాయ పరిశోదనా స్థానములో, కడప జిల్లా ఊట్కూరులోని వ్యవసాయ పరిశోధనా స్థానములో వ్యవసాయ డిప్లొమా మరియు నిజామాబాద్ జిల్లాలోని రుద్రూరులో ప్రాంతీయ చెఱకు మరియు వరి పరిశోధనా స్థానములో విత్తన సాంకేతిక పరిజ్ఞాన డిప్లొమా కోర్సులు ప్రారంభించబడినవి. 2007-08 విద్యాసంవత్సరంలో అనంతపురం జిల్లాలోని మడకశిర, కృష్ణా జిల్లాలోని గరికపాడు, నల్లగొండ జిల్లాలోని కంపాసాగర్ నందు వ్యవసాయ డిప్లొమా ప్రారంభించబడినవి. 2010-11 విద్యా సంవత్సరంలో మెదక్ జిల్లాలోని బసంత్‌పూర్ నందు వ్యవసాయ డిప్లొమా ప్రారంభించబడినది. 2011-12 విద్యా సంవత్సరంలో, ఆరు (6) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలలో, విశాఖపట్నం జిల్లాలోని చింతపల్లి ; గుంటూరు జిల్లాలోని లాంఫారం; కర్నూలు జిల్లాలోని నంద్యాల; చిత్తూరు జిల్లాలోని తిరుపతి; వరంగల్ జిల్లాలోని వరంగల్; ఖమ్మం జిల్లాలోని మధిరలలో వ్యవసాయ డిప్లొమా ప్రారంభించబడినవి. 2012-13 సంవత్సరములో నెల్లూరు జిల్లాలోని సోమశిల, మెదక్ జిల్లాలోని సంగుపేట (బాలికలు మాత్రమే), చిత్తూరు జిల్లాలోని కలికిరిలో వ్యవసాయ డిప్లొమా మరియు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్ నందు 3 సం॥ల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు ప్రారంభించబడినవి. మరియు గుంటూరు జిల్లాలోని గురజాల సీడ్ ప్రొడక్షన్ ఫారం, జంగమహేశ్వపురంలో విత్తన సాంకేతిక పరిజ్ఞాన డిప్లొమా కోర్సు ప్రారంభించబడినది.

ఈ విశ్వవిద్యాలయముతో గుర్తింపు పొందిన ప్రైవేట్ వ్యవసాయ డిప్లొమా పాలిటెక్నిక్‌లు 1. తునికి, మెదక్ జిల్లా, 2. నెల్లిపర్తి, విజయనగరం జిల్లా, 3. పొదిలి, ప్రకాశం జిల్లా, 4. వేగవరం, జంగారెడ్డి గూడెం, పశ్చిమగోదావరి జిల్లా, 5. పంచగామ, నారాయణఖేడ్, మెదక్ జిల్లా 6. చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా, 7. పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా, 8. మద్దిరాల, గుంటూరు జిల్లా, 9. బద్వేలు, కడప జిల్లా, 10. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, 11. ద్రాక్షారామం, తూర్పుగోదావరి జిల్లా, 12. సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, 13. తురుకుల ఖానాపూర్, మెదక్ జిల్లా 14. నూజివీడు, కృష్ణా జిల్లాలలో మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞాన డిప్లొమా పాలిటెక్నిక్‌లు 1. తునికి, మెదక్ జిల్లా, 2. నెల్లిపర్తి, విజయనగరం జిల్లా, 3. బద్వేల్, కడప జిల్లాలో కలవు.

**1. మొత్తం సీట్లు**

| కోర్సు | ప్రభుత్వ సీట్లు | ప్రైవేటు సీట్లు |
|---|---|---|
| వ్యవసాయం | 675 | 840 |
| విత్తన సాంకేతిక పరిజ్ఞానం | 85 | 150 |
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | 30 | 150 |

**గమనిక:** రాష్ట్రం నందు ఏ ప్రాంతములోనైన ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ / యూనివర్సిటీ పాలిటెక్నిక్‌లు గాని ప్రారంభించినచో, ఈ ప్రకటన ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేసుకొనబడును.

## 2. అర్హత

**ఆంధ్రప్రదేశ్‌లోని అభ్యర్థులు వారి పది సంవత్సరముల చదువు కాలంలో కనీసం నాలుగు సంవత్సరములైన గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి.** దీనికిగాను ధరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం–1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవ పరచాలి. ఫారం–1 పూర్తి చేయని దరఖాస్తులను తిరస్కరించబడును.

బి. పదవతరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవతరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియేట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇంటర్మీడియేట్, దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.

సి. అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు కనీసం 5.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ (హిందితో కలిపి) ఆర్హత గ్రేడు పాయింట్, యస్.సి. యస్.టి, PH అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ (హిందితో కలిపి) పొంది ఉండవలయును.

## 3. ఎంపిక విధానము

(ఎ). గ్రేడు పాయింట్ ఏవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.

(బి). ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడు పాయింట్ ఏవరేజ్ వస్తే వారికి సబ్జక్టులలో వచ్చిన గ్రేడు పాయింటు ప్రకారం క్రింది విధముగా అభ్యర్థుల ఎంపిక జరుపబడును.

(i) సమాన గ్రేడు పాయింటు ఏవరేజి వచ్చినపుడు మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీషు, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడు పాయింట్లను బట్టి నిర్ణయించబడును.

(ii) అప్పటికీ సమాన గ్రేడు పాయింటు ఉన్నచో అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

(iii) 2011 సం॥ అంతకంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల విషయంలో వారి మార్కులను ప్రస్తుతం అమలులో ఉన్న గ్రేడు పాయింటు ఏవరేజికి మార్చబడి ఎంపిక జరుపబడును.

## 4(i). వయస్సు

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థి 31.8.2013 నాటికి 15–22 సంవత్సరముల మధ్య వయస్సుడై ఉండాలి. (31.8.1991 తరువాత మరియు 31.8.1998 లోపు జన్మించినవారై యుండాలి).

ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది.

వర్గము - ఎ - 7 శాతము
వర్గము - బి - 10 శాతము
వర్గము - సి - 1 శాతము
వర్గము - డి - 7 శాతము
వర్గము - ఇ - 4 శాతము

బి) షెడ్యూలు కులముల అభ్యర్ధులకు 15 శాతం సీట్లు కెటాయించబడినవి.

సి) షెడ్యూలు తెగల వారికి 6 శాతం సీట్లు కెటాయించడమైనది.

4(ii) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కెటాయించడమైనది.

4(iii) స్వాభావికమైన అంగవైకల్యము (Physically chanllanged) కల వారికి OC, BC, SC, ST లకు విడివిడిగా కేటాయించబడిన సీట్లు 3 శాతం.

4 (iv) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతో పాటు బార్డర్ సెక్యూరిటీ ఫోర్సు, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లి దండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు 2 శాతము.

4 (v) నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్.సి.సి.) 1శాతము.

4 (vi) క్రీడలు 1/2 శాతము.

## 5. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రాంత ప్రాతిపదికన 85 శాతం సీట్లు ఆ ప్రాంతం వారికి కేటాయించబడును. మొత్తం సీట్లను ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీ ప్రాంతము, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ ప్రాంతము, శ్రీ వెంకటేశ్వర, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రాంతముల మధ్య 42:36:22 నిష్పత్తుల ప్రకారం పంచబడును. మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన కేటాయించబడును.

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌లో 85% సీట్లు స్థానికులకు కేటాయించబడును. మిగతా 15% సీట్లు ప్రాంతముతో సంబంధం లేకుండా మెరిట్ ఆధారంగా అడ్మిషన్‌లు కేటాయించబడును.

## 6. ఫీజులు

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు చెల్లించవలసిన ఫీజుల వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ నందు **(www.angrau.ac.in)** పొందుపరచబడును మరియు హస్టలు ప్రవేశము కొరకు రూ.5000/- ధరావత్తు చెల్లించవలయును.

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. 20,000/- ఫీజులు మరియు హస్టలు ప్రవేశము కొరకు రూ.5000/- ధరావత్తు చెల్లించవలయును.

## 7. కోర్సు కాలపరిమితి

(i) వ్యవసాయ మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞాన కోర్సులు రెండు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిష్టర్లు ఉండును. మూడు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలెను.

(ii) అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు మూడు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిష్టర్లు ఉండును. నాలుగు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలెను.

## 8. పాఠ్యాంశములు మరియు భాష

(i) చదవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధంగా వుండును.

(ii) వ్యవసాయ మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞాన కోర్సులు తెలుగులో మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు ఇంగ్లీషులో వుండును.

## 9. హాస్టలు వసతి

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారు హాస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే రూములు ఇవ్వబడును. బయట వుండదలచినట్లయితే ప్రిన్సిపాల్ గారి వద్ద ముందుగా అనుమతి పొందాలి.

## 10. జతపరచవలసిన ధృవ పత్రములు

ప్రవేశం కొరకు ధరఖాస్తు చేయువారు తమ దరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవ పత్రముల నకలు ప్రతులను జతపర్చాలి.

i) 2013 ఏప్రిల్ / మే నెలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నకలు కాపీని జతపరచవలెను.

ii) ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్

iii) పదవతరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.

iv) వెనకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం జతపరచాలి. ఈ కోటాల క్రింద ధరఖాస్తు చేసినవారు, తత్సంబంధిత ప్రభుత్వ డైరక్టరేట్ వారు ధృవీకరించిన పిదప ప్రవేశ పత్రం జారీ చేయబడును.

v) దరఖాస్తు ఫారంలో 13వ కాలమ్‌కు అవసరమైన బోనోఫైడ్ స్టడీ సర్టిఫికెట్స్ జతపర్చాలి.

**గమనిక** : గుర్తింపు పొందిన విద్యా సంస్థలో వేరు వేరుగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతుల నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపర్చాలి.

vi) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారి ధృవపత్రం (ఫారం –1)

vii) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం

viii) స్వాభావికమైన ప్రతిబంధకముకలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం

ix) ఎక్స్ సర్వీస్‌మెన్/ సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

x) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

xi) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

xii) ర్యాగింగ్ నిమిత్తం తల్లిదండ్రుల నుండి హామీ పత్రం (ఫారం–2)

xiii) ఆదాయ ధృవీకరణ పత్రం

**11. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవ పత్రాలను దాఖలు చేయాలి.

i) చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రం

ii) పదవ తరగతి చదివిన స్కూలు నుండి బదిలీ పత్రం

iii) బోర్డ్ ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ (S.S.C ) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రం

iv) అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి తరగతులకు చెందిన వారైతే కుల ధృవీకరణ పత్రం

v) స్వాభావికమైన ప్రతిబంధకము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రం

vi) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

vii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

(viii) ఎక్స్ సర్వీస్‌మెన్/ సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

ix) ఆదాయ ధృవీకరణ పత్రం

**12.** ధరఖాస్తు ఫారంను సంపూర్ణంగా పూరించి, ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు రూ.400/–, ఎస్.సి, ఎస్.టి, PH అభ్యర్థులైతే రూ.200/– **Comptroller, ANGRAU, Rajendranagar, Hyderabad - 500 030**, పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి తీసుకుని దరఖాస్తు ఫారంనకు జత చేసి **Registrar, Acharya N.G. Ranga Agricultural University, Administrative Office, Rajendranagar, Hyderabad - 500 030** పేరున రిజిష్టర్డ్ పోస్టు / స్పీడు పోస్టులో నిర్ధిష్ట సమయంలోపల విశ్వవిద్యాలయానికి అందేటట్లు పంపించాలి.

**13.** నిర్ధిష్ట సమయంలో విశ్వవిద్యాలయానికి చేరని ధరఖాస్తు ఫారాలు గానీ, తపాలా జాప్యం వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులు గానీ ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.

**14.** అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల ధరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

**15.** అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరిఅయినది కాదని గానీ లేక తప్పుడు సమాచారం అయి, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఎడల చెల్లదని నిర్ణయించినట్లయితే అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయుదురు.

**16.** ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము. నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని, తరగతుల నుండి గాని, నిషేధించడముగాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. శిక్ష స్కాలర్‌షిప్పు, ఇతర వసతులు జారీచేయుకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గాని, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడ ఉండును.

**17.** విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యను నేర్పుటకు, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు నిర్దేశించబడినది. కాబట్టి వ్యవసాయ విశ్వవిద్యాలయం కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఉపాధి కల్పించే హామీని ఇవ్వడం లేదు.

**18.** ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం కాని చేసే అర్హత విశ్వవిద్యాలయానికే రిజర్వు చేయబడినది.